ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 41 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 24 మే 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



## మైసూర్ పాక్‌లో పాక్ మాయం!

**ఇక స్వీట్లల్లో పాక్ స్థానంలో శ్రీ చేరిక**
**మైసూర్ శ్రీగా స్వీటుకు నామకరణం**

జయపుర,మే 23(ప్రభాత ఉదయం): మైసూర్పాక్‌లో పాక్ మాయమయ్యింది. దాని స్థానంలో శ్రీ వచ్చి చేరింది. ఇప్పుడు మైసేర్ పాక్ స్వీటుకాస్తా మైసూర్ శ్రీ గా మారింది. వినడానికి ఆశ్యర్యంగా ఉన్నా..ముమ్మాటికీ నిజం. పాక్ అనే శబ్దం లేకుండా స్వీట్ల పేర్లన్నీ మారాయి. చివరన అన్నిం టికీ శ్రీ చేరింది. పహల్గాం ఉగ్ర దాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాకిస్థాన్‌పై యావత్ భారతీయులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు.

# ఎన్నికలప్పుడే రాజకీయాలు

**అందరినీ కలుపుకుని పోతా**
**రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధానిని కలుస్తూనే ఉంటా**
**కెసిఆర్ తన 40 ఏళ్ల అనుభవాన్ని అభివృద్ధికి కేటాయించాలి**
**నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం**
**వారికి పరిహారం న్యాయయం చేసే బాధ్యత జగ్గారెడ్డిదే**
**జహీరాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి**



సంగారెడ్డి,మే 23(ప్రభాత ఉదయం): ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లయినా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టు కుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సింగూరు ప్రాజెక్టను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పులబాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు.



## కోటాలోనే ఎందుకీ ఆత్మహత్యలు

**ప్రభుత్వం వీటిని ఎందుకు పట్టించుకోవడం లేదు**
**వరుస ఆత్మహత్యలపై నిలదీసిన సుప్రీం ధర్మాసనం**

న్యూఢిల్లీ,మే 23(ప్రభాత ఉదయం): రాజస్థాన్‌లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. కోటాలోనే ఇలాంటివి ఎందుకు చోటు చేసుకుంటున్నాయంటూ ..మిగతా 2లో

## కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయి: కవిత


**నేను రాసిన లేఖ**
**లీక్ వెనుక ఎవరో ఉండొచ్చు**
**అమెరికా పర్యటన ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత**
**ఘనస్వాగతం పలికేందుకు భారీగా తరలి వచ్చిన జాగృతి కార్యకర్తలు**
**కేసీఆర్‌కు రాసిన లేఖపై స్పందించిన కవిత**




2

## మళ్లీ జడలు విప్పుతున్న కరోనా

**ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కేసుల నమోదు**
**అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక**



విజయవాడ/హైదరాబాద్,మే 23(ప్రభాత ఉదయం): యావత్ ప్రపంచాన్నీ వైరస్‌తో వణికించిన కరోనా మహమ్మారి మళ్లీ జడలు విప్పుతోన్న సూచనలు కనిపిస్తున్నాయి. దేశంలో గత నాలుగు రోజులుగా అక్కడక్కడా కరోనా మాట వినిపిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి. అయితే, తాజాగా తెలంగాణలో కరోనా కేసు నమోదు నమోదైంది. హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఒక ..మిగతా 2లో



## సింధూ జలాలు ఆపితే భారత ప్రజల ఊపిరి ఆపేస్తాం

**ఉగ్రవాదుల రాగం అందుకున్న పాక్ ఆర్మీ**
**భారత్‌పై మరోసారి పాకిస్థాన్ సంచలన వ్యాఖ్యలు**
**సింధూ జలాలను ఆపితే దేశ ప్రజల శ్వాసలు ఆపేస్తామని వార్నింగ్!**

న్యూఢిల్లీ, మే 23 (ప్రభాత ఉదయం): భారత్ పై పాకిస్థాన్ ఆర్మీ మరోసారి అక్కసు వెళ్లగక్కింది. ఉగ్రవాదులకు తాము ఏమాత్రం తీసిపోమని రుజువు చేసింది. పాక్‌కు సింధూ జలాలను ఆపితే భారత ప్రజల ఊపిరి ఆపేస్తామని పాక్ ..మిగతా 2లో

## ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**కారును ఢీకొన్న లారీ.. ఆరుగురు దుర్మరణం**



ఒంగోలు,మే 23(ప్రభాత ఉదయం): ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కొమరోలు మండలం తాటిచెర్లమోటు- వద్ద శుక్రవారం మధ్యాహ్నం కారును ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను గిద్దలూరు ప్రభుతాసుపత్రికి తరలించారు. అయితే వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మరోవైపు మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్న అనంతరం పోస్టమార్టం నిమిత్తం ఒంగోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతులంతా స్టువర్ట్‌పురం వాసులను పోలీసులు తెలిపారు. కారులోని వారంతా మహానంది వద్దనున్న మహాబలిపురం వెళ్లి.. బాపట్ల తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు- చేసుకుందని వెల్లడించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు- పోలీసులు వివరించారు. ప్రమాద సమయానికి ముందు కారు, లారీలు రెండు అధిక వేగంతో ప్రయాణిస్తున్నాయని.. అందుకే ప్రమాద తీవ్రత బాగా



## రష్యాకు చేరుకున్న భారత ఎంపిల బృందం

**కనిమొళి సారథ్యంలో ప్రత్యేక విమానంలో మాస్కో చేరిక**
**మధ్యలో డ్రోన్ దాడులతో విమానానికి అంతరాయం**

న్యూఢిల్లీ,మే 23(ప్రభాత ఉదయం): భారతదేశ ఎంపిల బృందం వెళ్లుతున్న ప్రత్యేక విమానం మార్గమధ్యంలో డ్రోన్ దాడికి గురైంది. పహల్గాం ఉగ్రదాడి , ఇందుకు ప్రతిగా భారత్ ఆపరేషన్ సిందూర తరువాత కేంద్ర ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో పాకిస్థాన్ నిజరూపాన్ని తెలియచేసేందుకు సంకల్పించింది. దేశంలోని పలు రాజకీయ పార్టీల ఎంపిలతో కూడిన బృందాలు వేర్వేరుగా బయలుదేరాయి. కాగా డిఎంకె నాయకురాలు, ఆ పార్టీ ఎంపి , కరుణానిధి కుమార్తె కనిమొళి నాయకత్వంలోని ఎంపిల బృందం వెళు తున్న విమానానికి తృటిలో ముప్పు తప్పింది. ఈ ఘటన గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత జరిగిందని డిఎంకె ఎంపి సన్నిహిత వర్గాలు చెన్నైలో తెలిపాయి. డ్రోన్ దాడితో విమానం గాలిలో చాలా సేపు చక్కర్లు కొట్టింది. పైలట్ ఇతర సిబ్బంది అతికష్టం మీద ..మిగతా 2లో

# అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పది

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**
**ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలి**
**ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ ఏర్పాటు చెయాలి**
**వైద్యురాలిగా నాకు రక్తం విలువ తెలుసు**
**అత్యవసర సమయాల్లో సరైన రక్తం అందకపోతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది**
**రక్తదానం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత**
**పరకాలలో నూతనంగా నిర్మించనున్న రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ స్టోరేజీ సెంటర్ శంకుస్థాపన చేసిన ఎంపీ, ఎమ్మెల్యే**



వరంగల్ మే 23, ( ప్రభాత ఉదయం బ్యూరో) అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని, రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయటమే అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరకాల మండల కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లడ్ స్టోరేజీ సెంటర్ శంకుస్థాపన, భూమి పూజ కార్యమానికి స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రక్తదానంతో ప్రాణాపాయంలో ఉన్న వారిని బతికించవచ్చన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఒక వైద్యురాలిగా రక్తం విలువ తనకు తెలుసని అన్నారు. అత్యవసర సమయాల్లో బ్లడ్ అందుబాటులో లేక ఎంతో మంది ఇబ్బందులు పడుతూ ఉంటారని, ప్రమాదాలు జరిగినప్పుడు, ప్రెగ్నెంట్ లేడీస్, పోస్ట్ డెలివరీ సమయాల్లో సైతం బ్లడ్ అవసరం ఉంటుందని తెలియజేశారు. ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం వరంగల్, హనుమకొండ జిల్లాలో రెడ్ క్రాస్ ఉందని, భూపాలపల్లి జనగామ జిల్లాల్లో రెడ్ క్రాస్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా తలసేమియా వ్యాధిగ్రస్తులకు బ్లడ్ చాలా అవసరమని బ్లడ్ కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా జిల్లాలోని రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ అందుబాటులో ఉంటే ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ నిర్వహణతో పాటు డ్రగ్ డిడిక్షన్ సెంటర్, ఆడపిల్లలకు రక్తహీనత పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్ ఏర్పాటు చేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఎంపీ వివరించారు. వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ లో తలసేమియా ఐ సి ఎం ఆర్ పరిశోధన కేంద్ర ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. హనుమకొండ జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రా ఏర్పాటుకు సంబంధించి నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తృతం చేయాలని ఎంపీ సూచించారు. రెడ్ క్రాస్ సొసైటీ సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ విజయ్ చందర్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పరకాల హాస్పిటల్ సూపరిండెంట్ గౌతమ్ చౌహన్, ఆర్డీవో, తహసిల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ రెడ్ క్రాస్ పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మద్దూరి రాజును సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## వ్యవసాయ వర్శిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.రాజు కు సన్మానం

బుద్వేల్, మే 23 (ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన కిస్మత్ పూర్ నివాసి మద్దూరి రాజు ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. మద్దూరి రాజు అటు ఉద్యోగ సంఘాలలోను, ఇటు దళిత ఉద్యమాలలోను చురుకుగా పాల్గొంటారని గుర్తు చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం గుర్తింపు సంఘం ఎన్నికలలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడుగా ఎన్నిక కావడం గర్వకారణమన్నారు. మద్దూరి రాజును సన్మానించిన వారిలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మద్దిలేటి మాదిగ, వనం నర్సింహ్మా మాదిగ, క్యాసారాం శంకర్రావు మాదిగ, మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతురాజు యాదయ్య మాదిగ, గుంటి సురేశ్ మాదిగ, ఎం.రత్నం మాదిగ, రంగారెడ్డి జిల్లా నాయకులు ననాగారి రాంచందర్ మాదిగ, కోరని వరప్రసాద్ మాదిగ, గజల జాన్ ప్రవీణ్ మాదిగ, బండ్లగూడం నరేందర్ మాదిగలు ఉన్నారు.



సమాచార హక్కు చట్టం కమిషనర్ దేశాల భూపాల్ ను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ సభ్యులు

## సమాచార హక్కు చట్టం కమిషనర్ దేశాల భూపాల్‌కు సన్మానం

బుద్వేల్, మే 23(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ కోర్టులతో పాటు రంగారెడ్డి జిల్లా కోర్టులలో న్యాయవాధిగా పనిచేసిన దేశాల భూపాల్ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ నియమితులు కావడం సంతోషకరమని ప్రభుత్వ ప్లీడర్ పి.గణేశ్, రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రతాప్ రెడ్డి, , కార్తీక్ లు అన్నారు. రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. యాదగిరి, జి.బందయ్యల ఆధ్వర్యంలో శుక్రవారం ఉప్పర్పల్లిలోని రాజేంద్రనగర్ కోర్టు ఆవరణలో దేశాల భూపాల్ ను ఘనంగా సన్మానించారు. దేశాల భూపాల్ సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి అని కొనియాడారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజేంద్రనగర్ కోర్టుకు వచ్చిన రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కార్తీక్ లను, రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె. యాదగిరి, జి.బందయ్యలను సైతం ఈ సందర్భంగా సన్మానించారు.

## కరెంటు పోతుందా.. ఈ నెంబర్లకు ఫోన్ చేయండి



పి. రత్నాకర్ రావు

బుద్వేల్, మే 23(బుద్వేల్) : రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని సబ్ స్టేషన్లలో కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయాలని డివిజనల్ ఇం జనీర్ పి.రత్నాకర్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అధికారుల నెంబర్లన్ని మార్చడం జరిగిందన్నారు. రాజేంద్రనగర్ ఏఈ 8712470086, ఫ్యూజ్ ఆఫ్ కాల్ 8712470112, శివరాంపల్లి ఏఈ 8712470097, ఫ్యూజ్ ఆఫ్ కాల్ 8712470087, హిమాయత్సాగర్ ఏఈ 8712470080, ఫ్యూజ్ ఆఫ్ కాల్ 8712470106, కిస్మత్ పూర్ ఏఈ 8712470142, ఫ్యూజ్ ఆఫ్ కాల్ 8712470108, గగన్ పహాడ్ ఏఈ 8712470153, ఫ్యూజ్ ఆఫ్ కాల్ 8712470104, కాటేదాన్ ఏఈ 8712470133, ఫ్యూజ్ ఆఫ్ కాల్ 8712470082, మైలార్దేవుపల్లి ఏఈ 8712470085. ఫ్యూజ్ అఫ్ కాల్ 8712470109, శాస్త్రీపురం ఏఈ 8712470155. ఫ్యూజ్ ఆఫ్ కాల్ 8712470112, శంషాబాద్ ఏఈ 8712470092. ఫ్యూజ్ అఫ్ కాల్ 8712470110, షాపూర్ ఏఈ 8712470146 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు. ఈ నెంబర్లు కాక 1912 టోల్ ఫ్రీ నెంబర్కు కూడా ఫోన్ చేసి కరెంటు సమస్యలను తెలుపవచ్చని విద్యుత్ విభాగం డీఈ పి.రత్నాకర్ రావు పేర్కొన్నారు.

## సింధూ జలాలు ఆపితే భారత ప్రజల ఊపిరి ఆపేస్తాం

ఆర్మీ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ పిచ్చికూతలు కూశారు. గతంలో లష్కరే తయిబా ఉగ్రవాది హాఫీజ్ సయీద్ సైతం ఇదే తరహా వ్యాఖ్యలు చేశాడు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత ప్రభుత్వం రద్దు చేసింది. ఈ క్రమంలో లష్కరే తయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ రెచ్చిపోయాడు. 'మీరు పాకిస్థాన్ నీళ్లు ఆపేస్తే మేము మీ శ్వాసను ఆపేస్తాం. నదుల్లో రక్తం ప్రవహిస్తుంది' అని వ్యాఖ్యానించాడు. ఈ వీడియో అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇప్పుడు పాకిస్థాన్ సైనిక ఉన్నత అధికారి అహ్మద్ షరీఫ్ చౌదరి సైతం ఉగ్రవాది తరహా వ్యాఖ్యలు చేశాడు. సింధూ నదీ జలాల ఒప్పందం గురించి హాఫీజ్ సయీద్ తరహాలోనే హెచ్చరించాడు. దీంతో పాక్ సైన్యంలో ముఖ్య అధికారి

# రష్యాకు చేరుకున్న భారత ఎంపిల బృందం

మొదటి పేజీ తరువాయి...

దీనిని అదుపులోకి తీసుకువచ్చింది. ఈ క్రమంలో ముప్పావు గంట ఆలస్యంతో విమానం మాస్కో అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగింది. తమ ఎంపి ఇతరులు సురక్షితంగా కిందకు దిగారని పార్టీ వర్గాలు శుక్రవారం తెలిపాయి. పాక్ ఉగ్రవాద ఊతం, దుందుడుకు చర్యలను అంతర్జాతీయ సమాజానికి తెలియచేసేందుకు ఖరారు చేసిన ఎంపిల బృందాల పర్యటనలో భాగంగా కనిమొళి టీం తొలి దశలో బయలుదేరింది. అయితే రష్యా గగనతలం రాత్రి ఎక్కువగా భీకర దాడులతో దద్దరిల్లింది ఉక్రెయిన్‌తో ఘర్షణల నేపథ్యంలోనే ఈ డ్రోన్ల మెరుపుదాడులు చాలా సేపటివరకూ జరిగాయి. ఈ దశలోనే రష్యా గగనతలం పైకి వచ్చిన ఎంపిల విమానం తాకిడికి గురైంది. అయితే ఈ డ్రోన్లు పెద్దగా శక్తివంతం కాకపోవడంతో విమానానికి ఎటువంటి నష్టం వాటిల్లలేదు. సురక్షితంగా మాస్కోలోని డోమోడెవోవా విమానాశ్రయానికి చేరిన ఎంపిల బృందానికి రష్యాలోని భారత రాయబారి వినయ్ కుమార్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. తరువాత వారిని సురక్షిత ప్రాంతంలోని ఓ తీసుకువెళ్లారు. ఈ బృందంలో ఎస్‌పి ఎంపి రాజీవ్ రాయ్, ఎన్‌సి ఎంపి మియాన్ అల్తాఫ్ అహ్మద్, బిజెపి ఎంపి కెప్టెన్ బ్రిజేష్ చౌత, ఆప్ ఎంపి అశోక్‌కుమార్ మిత్తల్ , కొందరు రాయబారులు ఉన్నారు. పఃన రాత్రంతా గంటల తరబడి జరిగిన ఉక్రెయిన్ డ్రోన్ల దాడితో రష్యా అధికారులు వెంటనే స్పందించారు. ఈ క్రమంలో పలు విమానాల రాకపోకలను నిలిపివేశారు. మొత్తం మీద 153 విమానాల ప్రయాణాలకు అంతరాయం ఏర్పడింది. పరిస్థితి సమీక్షించుకుని తాము తాత్కాలిక విమాన యాన ఆంక్షలకు దిగినట్లు- అధికారులు తెలిపారు. పలు విమానాశ్రయాలను కొద్ది సేపు మూసివేశారు. మాస్కోకు రావల్సిన విమానాలను వేరే ప్రాంతాలకు తరలించారు. డ్రోన్ల దాడులు, విమానాల రాకపోకలపై ప్రభావం గురించి అధికార వర్గాలు పెద్దగా స్పందించారు. నిర్థిష్ట కారణాలను తెలియచేయలేదు.

# మళ్లీ జడలు విప్పుతున్న కరోనా

మొదటి పేజీ తరువాయి...

డాక్టర్‌కు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపోతే కడపలో కరోనా పాజిటివ్ కేసు నమోదు అయ్యింది. నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన 75 ఏళ్ల మహిళ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం కడప రిమ్స్‌లో చేరింది. వృద్ధురాలికి తీవ్ర జ్వరం ఉండటంతో అనుమానించిన వైద్యులు గత రాత్రి కరోనా పరీక్షలు చేశారు. ఈ నేపథ్యంలో ఆమెకు కరోనా సోకినట్లు- రిమ్స్ వైద్యులు తేల్చారు. వృద్ధురాలికి వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. ఇక కడప జిల్లాలో మరోసారి మొదటిగా ఒక కరోనా కేసు వెలుగులోకి రావడంతో జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక నిన్న విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఏపీలో ఇప్పటి వరకు రెండు కరోనా కేసులు నమోదు అయ్యాయి. విశాఖలో వివాహితకు కరోనా పాజిటివ్ అని తేలింది. మద్దెలపాలెంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వివాహిత చలి జ్వరం, తీవ్రమైన దగ్గుతో ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో చేరగా.. వైద్య పరీక్షల్లో కోవిడ్ 19గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆరోగ్య శాఖ అధికారులు కేజీహెచ్‌లో మరోసారి శాంపిల్‌ను పరీక్షించగా అది కూడా పాజిటివ్ గానే నిర్ధారణ అయ్యింది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండగా వైద్యులు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయగా హోం ఐసోలేషన్‌లో ఉంచారు. ఆ వెంటనే ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మద్దెలపాలెంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. వివాహిత కుటుంబ సభ్యులందరికీ కరోనా పరీక్షలు నిర్వహించేందుకు నమూనాలు సేకరించి కేజీహెచ్‌కు పంపించారు. వారందరూ కూడా హోం ఐసోలేషన్‌లో ఉండాలని వైద్యులు సూచించారు. కాగా.. ఇప్పటికే ఏపీ వైద్య ఆరోగ్య శాఖ కరోనాకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన ఆదేశాలిచ్చింది. గ్రూప్‌గా ఉన్న చోట తిరగవద్దు అంటూ పలు ఆదేశాలను ఈనెల 21నే వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చింది.ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాస్కులు కచ్చితంగా వాడాలని పేర్కొంది.

# కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయి: కవిత

మొదటి పేజీ తరువాయి...

దేవుడు కేసీఆర్ చుట్టూ దెయ్యాలు, కోవర్టులు, కుట్ర అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను రాసిన లేఖను కుట్రపూరితంగా బయటపెట్టారని, కేసీఆర్ కుమార్తెగా తన పరిస్థితే ఇలా ఉంటే పార్టీలో ఇతరుల పరిస్థితి ఏమిటో చర్చ జరగాలని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ బాగుపడుతుందని, కోవర్టులను తప్పించుకొని ముందుకెళ్లాలని సూచించారు. అమెరికా పర్యటన ముగించుకొని హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న ఆమెకు జాగృతి కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు.

గతంలో రాసినట్లే రెండు వారాల క్రితం లేఖ రాశానని అందులో ఎలాంటి వ్యక్తిగత ఎజెండా లేదని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. అందరూ అనుకుంటున్న, చెప్తున్న విషయాలనే తాను లేఖలో రాసినట్లు వివరించారు. అంతర్గతంగా రాసిన లేఖ బయటకు రావడం కుట్రపూరితమేనని, నాయకుడికి రాసిన లేఖ బహిర్గతమైందంటే దానికి వెనక ఎవరున్నారో ఆలోచించుకోవాల్సి ఉందని ఘాటుగా వ్యాఖ్యానించారు. తన పరిస్థితే ఇలా ఉంటే ఇతరుల పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో పార్టీ అధినేత, తన తండ్రి కేసీఆర్‌ను కవిత దేవుడిగా అభివర్ణించారు.

# కోటాలోనే ఎందుకీ ఆత్మహత్యలు

మొదటి పేజీ తరువాయి...

ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారంటూ నిలదీసింది. కోటా, ఐఐటీ- ఖరగ్‌పూర్‌లకు చెందిన ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యల కేసులను విచారించిన జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం.. ఎఫ్ఐఆర్ నమోదులో పోలీసుల వైఖరిని తప్పుపట్టింది.ఐఐటీ- ఖరగ్‌పూర్‌కు చెందిన విద్యార్థి (22) ఆత్మహత్యకు సంబంధించిన కేసును సుప్రీం విచారించింది. మే 4న హాస్టల్ గదిలో ఉరివేసుకొని మరణించగా.. పోలీసులు మాత్రం మే 8న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసు నమోదుకు నాలుగు రోజులు ఆలస్యం ఎందుకు అయ్యిందని సంబంధిత పోలీసు అధికారిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసులను తేలికగా తీసుకోవద్దని, చాలా తీవ్రత కలిగిన అంశాలని పేర్కొంది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలకు సంబంధించి మార్చి 24న ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన న్యాయస్థానం.. ఇటువంటి కేసుల్లో ఎఫ్ఐఆర్ త్వరగా నమోదుచేయడం ఎంతో ముఖ్యమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా పోలీసు అధికారి, ఐఐటీ ఖరగ్‌పూర్ తరఫు న్యాయవాది ఇచ్చిన వివరణలపై సుప్రీం ధర్మాసనం అసంతృప్తి వ్యక్తంచేసింది. కోటాలో నీట్‌కు సన్నద్ధమవుతోన్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగా.. ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని ధర్మాసనం తప్పుపట్టింది. గతంలో న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తున్నారని, ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని నిలదీసింది. సంబంధిత పోలీసు అధికారి విధి నిర్వహణలో విఫలమయ్యారని, కోర్టు ఆదేశాలను ఆయన పాటించలేదని పేర్కొంది. దీనిపై జులై 14 సదరు పోలీసు అధికారి హాజరై వివరణ ఇవ్వాలని సమన్లు జారీచేసింది. రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారు? కోటాలోనే విద్యార్థులు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారు? ఈ విషయంపై ఎందుకు ఆలోచించడం లేదని రాజస్థాన్ ప్రభుత్వం తరఫు న్యాయవాదిని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది.

# నేడు శివరాంపల్లి, గగన్ పహాడ్, ఇబ్రహీంబాగ్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్/మణికొండ, మే23(ప్రభాత ఉదయం) గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. శాతం రాయి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన పాశంబండ ప్రాంతాలలో ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు, మీనా కెమికల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు డ్రీమ్ ఎవెన్యూ, డ్రీమ్ మోనాచ మెట్రో హిల్స్, గగన్ పహాడ్ గ్రామం కొంత ప్రాంతం లలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.



**శివరాంపల్లి లో...**

శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్రా నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ఎన్టీఆర్ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన బాబా నగర్, హసన్ నగర్, పహాడి, ఎన్టీఆర్ నగర్, అక్బర్ హిల్స్, ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు శ్రీదేవి కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీదేవి కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, ఖాద్రి హిల్స్, యూనివర్సిటీ, పిల్లర్ నెంబర్ 258, మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు భవాని కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన భవానికాలని, ప్రేమావతి పేట, పిల్లర్ నెంబర్ 285 ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల అంతరాయం సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు.

**ఇబ్రహీం బాగ్ లో...**

ఇబ్రహీం భాగ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 9 నుండి 9:30 వరకు శ్రీరామ్నగర్ కాలనీ, సెక్రటేరియట్ కాలనీ, హనుమాన్ నగర్, విజేత పక్కన, సెకరెటరీ విద్యుత్ స్పీకర్ పరిధిలో గల ప్రాంతాలైన అల్కాపూర్ రోడ్ నెంబర్ 2 ఏ, సెక్టర్ బి, సెక్టార్ సి, సెక్టర్ డి, సెక్రటేరియట్ కాలనీ ఆదిత్య ఫోర్ట్స్ విల్లాస్ ప్రాంతాలలో ఉదయం 9 నుండి 9:30 వరకు, ఫ్రెండ్స్ కాలని విద్యుత్ ఫీడల్ పరిధిలో ఉదయం 9:30 నుండి 10 వరకు భాగ్యలక్ష్మి కాలనీ, హుడా కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ, తులిప్ గార్డెన్, పుప్పాల గూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి ఒకటిన్నర వరకు పుప్పాలగూడ గ్రామం, మారుతి నగర్, దుర్గా నగర్, రాఘవేంద్ర కాలనీ, గోల్డెన్ ఓరియన్, మానస అపార్ట్మెంట్, ఎల్ఐసి కాలనీ, అల్కాపూర్ రోడ్ నెంబర్ 8, మే స్కేప్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటలనుండి 10:30 వరకు మై స్కేప్ కన్స్ట్రక్షన్, న్యూ అల్కాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి 11:30 వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 13 నుండి 22, 25, ఆర్ఆర్ విలేజ్ పాయింట్, ఓల్డ్ అల్కాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం 4 నాలుగు గంటల వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 13, కుతుబ్ షా కాలనీ, పెంటయ్య నగర్ కాలనీ, స్కైలా అపార్ట్మెంట్, వినాయక నగర్ ఫేస్ -2, లాంకో విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన అల్కాపూర్ రోడ్ నెంబర్ 3 నుండి 13 వరకు మధ్యాహ్నం 3:30 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు, పుప్పాలగూడ విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో సాయంత్రం నాలుగు గంటల నుండి 4:30 వరకు సాయి గౌతమ్ కాలనీ, మాతృశ్రీ కాలనీ, అగ్రికల్చర్, పీజీ కాలేజ్ విద్యుత్ పీటర్ పరిధిలో సాయంత్రం నాలుగు గంటల నుండి 5:30 వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 1 నుండి 2, సెక్టార్ ఏ బి సి, ఆదిత్య ఫోర్ట్ విల్లాస్, శివాలయం, తిరుమల హిల్స్, డాలర్ హిల్స్, హిడ్రా ఎంక్లేవ్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఇబ్రహీం బాగ్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ కె సంతోష్ కుమార్ తెలిపారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ 20 మంది లబ్ధిదారులకు 10 లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య

వరంగల్ మే 23,( ప్రభాత ఉదయం బ్యూరో) ప్రైవేట్ ఆసుపత్రి లో వైద్యం కోసం వెచ్చించిన మొత్తానికి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం కోరుతూ మాజీ మంత్రి , ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కు లబ్ధిదారులు దరఖాస్తులు సమర్పించారు. అట్టి దరఖాస్తులను తగు ఆర్థిక సహాయానికి సిఫారసు చేస్తూ ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపడం జరిగింది. ముఖ్యమంత్రి కార్యాలయం వారు అట్టి దరఖాస్తులను పరిశీలించి తగు మొత్తానికి ఆర్థిక సహాయం మంజూరు చేస్తూ చెక్కులను జారీ చేయడం జరిగింది. శుక్రవారం వరంగల్ నగరంలో ఖిలావరంగల్,మండి బజార్, దేశాయి పేట, కాశిబుగ్గ, కరీమాబాద్, ఉర్సు కు చెందిన 20 మంది లబ్దిదారులకు సుమారు రూ. 10,00,000/- ల విలువైన చెక్కులను బస్వరాజు సారయ్య వారి నివాసంలో అందించారు. ఈ కార్యక్రమం లో 25 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ బస్వరాజు శిరీష - శ్రీమాన్, కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, మాజీ కార్పొరేటర్లు జన్ను అరుణ్, తాత్తరి లక్ష్మణ్, బిల్ల శ్రీకాంత్,దామెర సర్వేషం, జన్ను రవి, దూపం సంపత్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోరంటల రాజు, సీనియర్ కాంగ్రెస్ నేతలు తాహేర్, కరాటే ప్రభాకర్,భైరబోయిన చంద్రమౌళి, బోలుగొడ్డు శ్రీనివాస్, బండ్ల సురేందర్, జింజిరాల వేణు,మార్త ఆంజనేయులు, పెండ్యాల కొమురయ్య, ఇమ్రాన్, క్యాతం వేణు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వ్యక్తిని బెదిరించి బైక్ లాక్కున్న
# ఇద్దరు వ్యక్తుల అరెస్ట్, రిమాండ్


పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులు

బుద్వేల్, మే 23(ప్రభాత ఉదయం): బైక్ లోన్ నెలసారి వాయిదాలు కట్టాలని చెప్పి బైకు లాక్కోవడంతో పాటు రూ. 2500లు తీసుకున్న కేసులో ఇద్దరు వ్యక్తులను అత్తాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండ్ కు తలరించారు. ఇన్ స్పెక్టర్ నాగేశ్వర్ రావు వివరాలను వెల్లడించారు. మొయినాబాద్ కుత్బుద్దీన్ గూడ గ్రామానికి చెందిన అబ్దుల్ బషీర్ తన స్నేహితుని బైక్పై ఈ నెల 20న అత్తాపూర్ వైపు రాగా సర్దార్ హర్భజన్ సింగ్ బేడీ(22), సచిన్ పవార్ ఆలియాస్ జర్పుల (20) లు బైక్ను ఆపి బైక్తో పాటు రూ. 2500 లను లాక్కున్నారు. ఈ సంఘటనలో అబ్దుల్ బషీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న అత్తాపూర్ పోలీసులు శుక్రవారం ఐడీఎఫ్సీ ప్రైవేటు బ్యాంకు ఉద్యోగి, అత్తాపూర్ గురుద్వారా ప్రాంతంలో నివాసం ఉం డే సర్దార్ హర్భజన్ సింగ్, అత్తాపూర్ సాయినగర్ లో ఉంటు సిక్చిపుని లోని దుర్గా ఏజెన్సీలో ఆఫీస్ బాయి గా పనిచేసే సచిన్ పవార్లను ఆరెస్ట్ చేశారు. వారి నుంచి పల్సర్ బైక్ తో పాటు రూ. 2500లు. రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు. కేసును అతా బిపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులతో ఎస్ వెంకటేశ్

# అంగన్వాడీ కేంద్ర్రాలు చిన్నారులలో ఆసక్తిని పెంచేవిగా ఉండాలి

బుద్వేల్, మే 23(ప్రభాత ఉదయం): అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులు విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి ఆసక్తితో వచ్చే విదంగా సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని మైలార్ దేవుపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేశ్ అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మైలార్దేవుపల్లి సెక్టార్ బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు ఆంగన్వాడీ కేంద్రాలకు వచ్చే విదంగా వారిని ప్రోత్సహించడానికి తీసుకోవలసిన జాగ్రతలు, సదుపాయాల కల్పనపై సమావేశం నిర్వహించారు. చిన్నప్పుడే చిన్నారులకు చదువుపై ఆసక్తి పెరిగేలా వివిధ సృజనాత్మకత కార్యక్రమాలను చేపట్టడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఆనిత, హిమ బిందు, నవ యవ యువజన సంఘం అధ్యక్షుడు ఎర్వకుమార స్వామీ, రమేశ్ రెడ్డి, ఐసీడీఎస్ శేరిలింగంపల్లి సీడీపీఓ కవిత.. సూపర్ వైజర్ పద్మజ, తదితరులు పాల్గొన్నారు.


తలసేమియా సికిల్ సెల్ సొసైటి ప్రతినిధులతో ఫెర్నాండెజ్ ఆసుపత్రి యాజమాన్యం

## తలసేమియ సికిల్ సెల్ నివారణకు తలసేమియ సికిల్ సెల్ సోసైటీ, ఫెర్నాండెజ్ హస్పిటల్ ల మద్య కీలక ఒప్పందం

బుద్వేల్, మే 23(ప్రభాత ఉదయం): గర్భిణీలలో తలసేమియ సికిల్ సెల్ క్యారియర్ స్థితిని గుర్తించేందుకు శివరాంపల్లి లోని తలసేమియ సికిల్ సెల్ సొసైటీ(టీఎస్ సీఎస్), ఫెర్నాండెజ్ హస్పిటల్స్ శుక్రవారం ఓ అవగాహన ఒప్పందానికి వచ్చాయి. భారత దేశంలో తలసేమియ సిల్ సెల్ నివారణకు కృషి చేస్తున్న టీఎస్సీఎస్ కు తమ వంతు సహకారాన్ని అందిస్తామని ఫెర్నాం డెజ్ ఆసుపత్రి ముందుకు వచ్చింది. గర్భం దాల్చిన మొదటి మూడు నెలలో తలసేమియ సికిల్ సెల్ సోసైటీ, ఫెర్నాండెజ్ హస్పిటల్స్ ప్రినేటల్ డయాగ్నస్టిక్ టెస్టింగ్ నిర్వహించి వ్యాధి లక్షణాలను గుర్తించే పరీక్షలు నిర్వహించడానికి ముందుకు వచ్చాయి. ఈ సందర్భంగా ఫెర్నాం డెజ్ హస్పిటల్ ప్రసూతి వైద్యురాలు, తల్లి శిశు వైద్య నిపుణులు డాక్టర్ గీతా కోలార్ మాట్లాడుతూ. ఈ భాగస్వామ్యం కేవలం వ్యాధి నిర్ధారణకు మాత్రమే కాదని. ఇది కరుణ, సాధికారత, ఆశల కు ప్రతీక అన్నారు. టీఎస్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ మాట్లాడుతూ. తలసేమియ సికిల్ సెల్ వ్యాధిని అరికట్టడానికి తాము చేస్తున్న ప్రయత్నానికి ఫెర్నాండెజ్ ఆసుపత్రి తోడుగా నిలవడం సంతోషకరమన్నారు. తలసేమియ నివారణకు తమ రెం డు సంస్థలు కలసి పనిచేస్తాయన్నారు.

## టిపిసిసి కార్యదర్శి, రాజేంద్రనగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ షాబుద్దీన్


కాంగ్రెస్ నాయకులను విస్మరిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్,(మే 23):రాజేంద్రనగర్ మ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులను విస్మరిస్తున్నారని టిపిసిసి కార్యదర్శి,రాజేంద్రనగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ షాబుద్దీన్ ఆరోపించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన నాయకులను కాదని ఇటీవల బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యతనిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పనితీరుపై పార్టీ సీనియర్ నాయకులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేయడం జరిగిందని టిపిసిసి కార్యదర్శి,రాజేంద్రనగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ షాబుద్దీన్ తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఒంటెద్దు పోకడ పై తీవ్ర వేదన,ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నియోజకవర్గంలోని అసలు కాంగ్రెస్ నాయకులను క్రమంగా పక్కనపెడుతున్నారని షాబుద్దీన్ ఆరోపించారు.కాంగ్రెస్‌లో చేరినప్పటి నుండి,మాకు ఒక్కసారి కూడ సమాచారం ఇవ్వలేదన్నారు.ఇటీవలి సంఘటనలను ఉటంకిస్తూ,మే 22న జరిగిన పార్టీ సమావేశం గురించి,అలాగే కుట్టు యంత్రాల పంపిణీ డ్రైవ్ వంటి మునుపటి సంఘటనల గురించి తనకు లేదా అనేక మంది సీనియర్ నాయకులకు సమాచారం ఇవ్వలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాత, కొత్త నాయకుల సమన్వయంతో పనిచేయాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో చేరేలా
# ఉపాధ్యాయులు కృషి చేయాలి
### యోగితా రానా


శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులతో పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రానా

బుద్వేల్, మే 23(ప్రభాత ఉదయం): రాష్ట్రంలో 60 శాతం విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలోకి వెళ్తున్నారని, రాను రాను ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గే ప్రమాదం ఉందని, అలా కాకుండ చూడాల్సిన భాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రానా అన్నారు. ఉప్పర్ పల్లి లో రాజేంద్రనగర్ మండలానికి చెందిన 135 మంది ఉ పాధ్యాయినీ ఉపాద్యాయులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె స్టేట్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్ ఆఫ్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్ఈసీఆర్ఈటీ) డైరెక్టర్ రమేశ్, రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సూసిందర్ రావు, కోర్సు డైరెక్టర్ గా ఉన్న రాజేంద్రనగర్ ఎంఈఓ శంకర్ రాథోడ్ తో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యోగితా రానా మాట్లాడుతూ, నేషనల్ అచీవ్మెంట్ సర్వే ప్రకారం తెలంగాణ లో చదవడానికి, రాయడానికి వస్తున్న వారి వివరాలు లెక్కలు తీయగా మనం 36వ స్థానంలో ఉన్నామన్నారు. దానిని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచాల్సిన బాధ్యత ఉ పాద్యాయులపై ఉందన్నారు. అందులో బాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి ఉపాధ్యాయునికి ఈ శిక్షణ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ శిక్షణ తర్వాత ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్యలో స్పష్టమైన మార్పు రావాలన్నారు. ఉపాద్యాయులు దైవంతో సమానమని, ఆ దైవమే భక్తుల వద్దకు వెళ్లకూడదని గుర్తుంచుకుని పనిచేయాలన్నారు. ఉపాద్యాయులు విద్యార్థుల వద్దకు వెళ్లి బడిలో చేరండి అనే పరిస్థితి రాకూడదన్నారు. ఆ విధానంలో మార్పు అవసరం అని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యనందించినప్పుడు విద్యార్థులు మన వద్దకు తప్పకుండ వస్తారన్నారు. శిక్షణ అనంతరం బస్తీలలో, గ్రామాలలో బడిబాట కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేసే ఉపాద్యాయులు అనుభవజ్ఞులు ఉంటారని తెలియజేసి ఎక్కువ శాతం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విదంగా చూడాలన్నారు. ఖాన్ అకాడమి తో ప్రాథమిక విద్యా విధానంలో డిజిటల్ విదానంలో బోధనకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శిక్షణ చాలా బాగుందని, అయితే ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరినప్పుడే ఈ శిక్షణకు అర్థం చేకూరుతుందని యోగితా రానా గుర్తు చేశారు.



ప్రణవ భక్త సమాజం శతాబ్ది ఉత్సవాలలో పాల్గొన్న స్వామీజీలు, భక్తులు



ఉప్పర్ పల్లి శ్రీ రఘువీర భక్త సమాజం సభ్యుల భజనలు

# ఘనంగా ప్రణవ భక్త సమాజం శతాబ్ది ఉత్సవాలు



యాదగిరి గుట్ట గాయత్రి మహిళా భజన మండలి సభ్యుల భజనలు

బుద్వేల్, మే 23(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ శ్రీ ప్రణవ భక్త సమాజం శతాబ్ది ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. 1921లో అప్పటి బస్తీ (గ్రామ) పెద్దల ఆధ్వర్యంలో ప్రారంభమైన ప్రణవ భక్త సమాజం ద్వారా సమాజం సభ్యులు నేటికి సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ముందుండి పనిచేస్తున్నారు. శుక్రవారం ప్రణవభక్త సమాజం అధ్యక్షులు మోంద్ర నర్సింహ్మ, ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్ నాయకత్వంలో ధ్వజారోహణం(ప్రణవ పతాకావిష్కరణ) కార్యక్రమం నిర్వహించి అఖండ దీపారాధన చేశారు. గోపూజ, బ్రహ్మకలశ స్థాపన చేపట్టారు. గణపతి, నవగ్రహ, మూలమంత్ర హావనం, లలితా సహస్రాహోమం (యజ్ఞం) నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ శ్రీ దత్తాత్రేయ ఆశ్రమ ఆధిపతులు శ్రీ శంకరనంద గిరి స్వామీ, బళ్ళారి గురు మందిరం కు చెందిన శ్రీ నిత్యానంద భారతీస్వామీ, షాద్ నగర్ శ్రీ రామాకోటి జపయజ్ఞ ఆశ్రమం కు చెందిన శ్రీ దయానంద గిరి స్వామీలు ఈ పూజా. యజ్ఞ కార్యక్రమాలలో పాల్గొని ప్రవచనాలు వివరించారు. యాదగిరిగుట శ్రీ గాయత్రీ భజన బృందం మహిళలు, ఉప్పర్పల్లి శ్రీ వీరాంజనేయ భక్త సమాజం సభ్యులతో భజన కార్యక్రమం నిర్వహించారు. హైదర్గూడ కు చెందిన మహిళా భక్తులు కుంకుమార్చన, లలితా సహస్రనామార్చన కార్యక్రమాలు చేపట్టారు. వీటికి శ్రీ శివపార్వతీ మాతజీ సారధ్యం వహించారు. చేవెళ్ల దేవుని ఎర్రవల్లి గ్రామానికి చెందిన భక్తులు, శంషాబాద్ శ్రీ సద్గురు శం కరమ్మ మాత ఆశ్రమం, చేవెళ్ల శ్రీ రామాంజనేయ భక్త భజన మండలి భక్తులు భజనలు చేశారు. పూజా కార్యక్రమాలలో హైదర్ గూడ కు చెందిన ప్రణవభక్త సమాజం సభ్యులు, స్థానిక పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా హైదర్ గూడ శ్రీశ్రీశ్రీ పోచమ్మ ఆలయ వార్షికోత్సవం

రాజేంద్రనగర్, మే 23 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ శ్రీ పోచమ్మ దేవాలయంలో . అమ్మవారి ద్వాదశ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా అమ్మవారి అభిషేకములు, మంటపారాధన ,గణపతి హెూమ చండీ హెూమము, మహిళల చేత సామూహిక శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన, అన్నప్రసాద కార్యక్రమాలు జరిగాయి. ఈ మహెూత్సవంలో గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు వేద పండితులచే ఆశీర్వాదం తీసుకున్నారు.



## జూన్ 2వ తేదీ నుంచి వ్యవసాయ విశ్వవిద్యాలయం
# నాణ్యమైన విత్తనాలను రైతులకు పంపిణీ
### సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభం

బుద్వేల్, మే 23(ప్రభాత ఉదయం): జూన్ 2వ తేదీన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాణ్యమైన విత్తనాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రంలోని రైతులకు అందజేయనున్నట్లు వర్శిటీ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి మూడు నుంచి ఐదు మంది అభ్యుదయ రైతులకు విశ్వవిద్యాలయం నుంచి అందజేయనున్న నాణ్యమైన విత్తన సంచుల పంపిణీ కార్యక్రమం లాంచనంగా ప్రారంభమౌతుందన్నారు. ఈ విత్తన వారోత్సవాలలో బాగంగా జూన్ 3వ తేదీ నుంచి వ్యవసాయ విశ్వవిద్యాలయాల కేంద్రాల నుంచి రైతులకు వివిధ పంటల విత్తనాలను అందజేయడం జరుగుతుందన్నారు. వరి, కంది, మొక్కజొన్న, పెసర, మినుము, ఆముదం. చిరుదాన్యాల వంటలకు సంబందించిన సుమారు 8500 క్వింటాళ్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా రైతులు పరిమిత వనరులతో పరిమితంగా పంపిణీకి సిద్ధంగా ఉన్న నాణ్యమైన విత్తనాలను ఈ విత్తన వారోత్సవాలలో బాగంగా సంబదిత కేంద్రాల నుంచి జూన్ 3వ తేదీ నుంచి కొనుగోలు చేయవచ్చన్నారు.

**విత్తన విక్రయ, పంపిణీ కేంద్రాలు ఇవే :**

– రాజేంద్రనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం లో వరి, మొక్కజొన్న విత్తనాలు అందుబాటులో ఉంటాయని, వాటి కోసం 9440225385 నెంబర్ లో సంప్రదించవచ్చన్నారు.

– రాజేంద్రనగర్ లోని విత్తన పరిశోధన సాంకేతిక కేంద్రంలో వరి విత్తనం అందుబాటులో ఉం టుందని, 8639975840 నెంబర్లో సంప్రదించి విత్తనాలు తీసుకోవచ్చన్నారు.



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం


ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

– పాలెం ప్రాంతీయ పరిశోధనా కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రంలో వరి, జొన్న, కంది, ఆముదం విత్తనాలు అందుబాటులో ఉంటాయన్నారు. వాటి కోసం 9705069580 నెంబర్ లో సంప్రదిం చవచ్చన్నారు.

– కంపాసాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం. కృషి విజ్ఞాన కేంద్రంలో వరి అందుబాటులో ఉం టుందన్నారు. దాని కోసం 9492396001 నెంబర్ లో సంప్రదించాలన్నారు.

– తాండూర్ వ్యవసాయ పరిశోధన స్థానంలో కంది, జోన్న, కుసుమ విత్తనాలు అందుబాటులో ఉంటాయని, వాటి కోసం 9885040499 నెంబర్ లో సంప్రదించవచ్చన్నారు.

– వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో వరి, కంది, పెసర విత్తనాలు అం దుబాటులో ఉంటాయన్నారు. వాటి కోసం 9010756465 నెంబర్ లో సంప్రదించాలన్నారు.

– మధిర ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం, వైరా కృషి విజ్ఞాన కేంద్రాలలో వరి, పెసర, మినుము, వరి అందుబాటులో ఉంటాయన్నారు. వాటి కోసం 9652204006 నెంబర్ లో సంప్రదిం చాలన్నారు.

తోర్నాల వ్యవసాయ పరిశోధన స్థానం లో వరి విత్తనాలు అందుబాటులో ఉంటాయన్నారు. వాటి కోసం 9849822270 నెంబర్ లో సంప్రదించాలన్నారు.

జగిత్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో వరి, నువ్వుల విత్తనాలు అందుబాటులో ఉంటాయన్నారు. వాటికోసం 9701592326 నెంబర్లో సంప్రదించాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలి: కలెక్టర్ సంతోష్



గద్వాల జిల్లా ప్రతినిధి, మే23 (ప్రభాత ఉదయం)అకాల వర్షాల కారణంగా అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు ఇబ్బందులు కలగకుండా సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు వరి ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ప్రతి కొనుగోలు కేంద్రానికి సంబంధించిన వివరాలు అధికారుల నుండి తెలుసుకుని, అవసరమైన సూచనలను చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ... జిల్లాలో ధాన్యం కొనుగోలు తుదిదశకు చేరిందని తెలిపారు.వర్షాల ప్రభావంతో తేమ శాతం పెరుగుతున్న నేపథ్యంలో, ధాన్యాన్ని వారం రోజులలోపు మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్య కుప్పలు ఉండకూడదని, వాటిని వెంటనే క్లియర్ చేయాలన్నారు. తేమ శాతం వచ్చిన వెంటనే టోకెన్లు జారీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్న నేపథ్యంలో,ప్రతి ఏపీఎం తమ అవసరానికి అనుగుణంగా వాటిని వెంటనే తీసుకోని ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.మిల్లర్లతో సమన్వయం చేసి ధాన్యాన్ని వెంటనే మిల్లుల వద్ద దిగించేందుకు చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల అధికారికి తెలిపారు.కేంద్రంలో ఉన్న ధాన్యపు పరిమాణానికి అనుగుణంగా లారీలను పంపించాలని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ కు సూచించారు. కేంద్రాల నుండి నివేదికలు పూర్తిగా స్పష్టంగా,ఖచ్చితంగా సమర్పించాలన్నారు.ట్రక్ షీట్ వచ్చిన వెంటనే ఓపియంఎస్ లో డేటా ఎంట్రీ చేసి రైతులకు వెంటనే నగదు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల,మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,కోఆపరేటివ్ అధికారి శ్రీనివాసులు, అడిషనల్ డి.ఆర్.డి.ఓ నర్సింహులు,మండల వ్యవసాయాధికారులు,ఎ.ఈ.ఓ లు,ఏపియం లు,సి.సి లు, తదితరులు పాల్గొన్నారు.



## నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణ సర్వే పనులు త్వరగా పూర్తి చేయాలి :సంతోష్ కలెక్టర్


### భూసేకరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

గద్వాల జిల్లా ప్రతినిధి, మే23(ప్రభాత ఉదయం)జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ భూసేకరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్. శుక్రవారం ధరూర్ మండలంలోని చింతరేవుల గ్రామాన్ని సందర్శించి జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కు సంబంధించిన భూ సేకరణ వివరాలు,లేఅవుట్ మ్యాప్,పెగ్ మార్కింగ్ చేసిన ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణ సర్వే పనులకు నిధుల కొరత లేకపోవడంతో,ఏ విధమైన ఆలస్యం లేకుండా త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రతి రోజు ఎంత మేర భూమిపై సర్వే జరుగుతోంది,ఎన్ని ఎకరాలు పూర్తయ్యాయి అనే వివరాలను స్పష్టంగా నమోదు చేసి నివేదిక సమర్పించాలని అన్నారు. సర్వే,పెగ్ మార్కింగ్ పనులను ఒకేసారి జరపుతూ,రైతులను చైతన్యపరచి వారి సహకారంతో భూసేకరణను సమర్థవంతంగా పూర్తి చేయాలని అన్నారు.క్షేత్ర స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు.సర్వే ల్యాండ్, ఇరిగేషన్,రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తయితే ఆయకట్టు విస్తీర్ణం పెరిగి రైతులకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ,నీటి పారుదల శాఖ ఎస్.ఈ. రహీముద్దీన్,ఆర్డీవో శ్రీనివాసరావు, ధరూర్ తహసీల్దార్ భూపాల్ రెడ్డి,తదితర అధికారులు పాల్గొన్నారు.

## లోక మాత,రాజమాత అహల్య భాయి హెూల్కర్ 300వ జయంతి వేడుకలు



గద్వాల జిల్లా ప్రతినిధి, మే23 ( ప్రభాత ఉదయం) లోక మాత,రాజమాత అహల్య భాయి హెూల్కర్ 300వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశం కోసం సనాతన ధర్మం కోసం పోరాడిన వీర వనిత లోకమాత అహల్య భాయి హెూల్కర్.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ సూచన మేరకు శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాజమాత అహల్య భాయ్ హెూల్కర్ 300 జయంతి ఉత్సవాల సందర్భంగా ఐదవ శక్తిపీఠమైన అలంపూర్ జోగులాంబ అమ్మవారి ఆలయం, కోట గద్వాల కోటలోని చెన్నకేశవ ఆలయంలో బిజెపి యువ నాయకురాలు డీకే స్నిగ్ధా రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.రాజమాత అహల్య భాయ్ ఒక సాధారణ కుటుంబంలో పుట్టింది.. ఆమె గొప్ప శివ భక్తురాలు .. 1733లో అతి చిన్న వయసులో వివాహమైన ఆహల్య భాయి కి 1754లో ఓ యుద్ధంలో అహల్య భాయి భర్త మరణించడం తో చిన్న వయసులోని రాజ్యాధికారం చేపట్టి 30 ఏళ్లలో పాలలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తన హయాంలో పెద్ద సంఖ్యలో కోటలు దేవాలయాలు నిర్మించి పరిపాలన సమయంలో దానధర్మాలకు మారుపేరుగా నిలిచారు.మొఘలుల కాలంలో ధ్వంసమైన ఆలయాలు కాశీ, మధుర,అయోధ్య, పూరి జగన్నాథ్, కేదార్నాథ్, త్రయంబకేస్వర్ ,ఉజ్జయిని ,రామేశ్వరం,హరిద్వార్ పుణ్యక్షేత్రాలను ఆలయాలను పునర్దించి ధర్మస్థాపన చేశారు.. సనాతన ధర్మం కోసం హిందూ ధర్మ కృషిచేసింది.. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, కన్వీనర్ రవికుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ రమా సాయిబాబా, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాసు, గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగిరి శివారెడ్డి, జిల్లా కార్యదర్శి స్వప్న పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, బిజెపి నాయకులు, నరేష్ గౌడ్ రమేష్ రాజు నర్సింలు,తదితరులు ఉన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ మే 23, (ప్రభావత ఉదయం బ్యూరో) వరంగల్ జిల్లా ఆశాలపల్లి క్రాస్ రోడ్డు లోని కూచన గార్డెన్స్ కొంకపాక మాజీ ఉపసర్పంచ్ చేగుండ వెంకన్న కుమార్తె శార్వి - ప్రీతమ్ ల వివాహ మహెూత్సవంలో పాల్గొని నూతన వధూవరులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రావు, యాకూబ్ పాష, బాబు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## లాటరీ డిప్ పద్ధతిలో స్వీపర్ పోస్టుల ఎంపిక

గద్వాల జిల్లా ప్రతినిధి, మే23 (ప్రభాత ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన (3) స్వీపర్ పోస్టుల ఎంపికను లాటరీ డిప్ పద్ధతిలో ఎంపిక చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ బి. నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఐడిఓసిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సిద్దప్ప ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు, జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక 54 దరఖాస్తుదారుల సమక్షంలో స్వీపర్ పోస్టుల నియామకం కొరకు లాటరీ పద్ధతిలో డిప్ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందులో ఎస్సీ మహిళ యశోద (1), జనరల్ మహిళ శివమ్మ(1), జనరల్ (ఆల్) కేటగిరిలో యం.లీలావతి (1) మొత్తం ముగ్గురు(3) స్వీపర్ కం నర్సింగ్ ఆర్డర్లీ ఆయుష్ మరియు హెూమియోపతిహెూనందు ఎంపిక చేసినట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక తెలిపారు.



## మానవత్వం చాటుకున్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

వరంగల్ మే 23,( ప్రభాత ఉదయం బ్యూరో) వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మరోసారి మానవత్వం చాటుకున్నారు. పరకాల పర్యటనలో భాగంగా హనుమకొండ నుండి పరకాల రోడ్డు మార్గంలో వెళుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని చూసి తన వాహనాన్ని నిలిపివేశారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య స్వయానా ఒక డాక్టర్. రాజకీయ నాయకురాలు అనే కాదు డాక్టర్‌గా ఎందరికో వైద్య సేవలను అందించారు. తాజాగా ఆమెలో మరోసారి డాక్టర్ బయటికి వచ్చారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తులకు వెంటనే ప్రథమ చికిత్స చేసి అందరిచేత ప్రశంసలు అందుకున్నారు. దామెర మండలం, సైలని బాబా దర్గా సమీపన బైక్ యాక్సిడెంట్ జరిగింది. అటుగా వెళుతున్న పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తన వాహనాన్ని ఆపి సంఘటన స్థలంలో జరిగిన ప్రమాదం గురించి ఆరా తీశారు. వెంటనే గాయపడిన వారికి ప్రథమ చికిత్స నిర్వహించి అంబులెన్స్ పిలిపించి, సమీప ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఇలా రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి సాయం చేయడం మొదటిసరేం కాదనీ, గతంలోనూ తన కాన్వాయ్‌ని ఆపి రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేసి ఆసుపత్రికి తరలించారు.



## పట్టా భూములపై అటవీశాఖ నిరంకుశత్వం సరికాదు

### ఆదివాసులను భయభ్రాంతులకు గురిచేస్తే ఊరుకోము

### ఆదివాసులకు త్రాగునీటి కష్టాలు తీర్చాలి

### తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం

చెన్నూర్, మే 23. (ప్రభాత ఉదయం) : వేమనపల్లి మండలం లోని చామనపల్లి గ్రామంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. దీనికి తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్మ పున్నం ముఖ్య అతిథులుగా హాజరై ముందుగా గ్రామంలోని ఆదివాసిల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ యొక్క గ్రామంలో ఆదివాసి పేదలకు గత కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే నంబర్ 67లో వ్యవసాయం చేసుకుంటున్న భూములకు పట్టాలు మంజూరు చేశారు కానీ అటవీశాఖ అధికారులు ఆ భూములను సాగు చేసుకోనివ్వకుండా రెవెన్యూ భూమిని కూడా అటవీ భూమి అంటూ ఆదివాసులను బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి, ఈ భూమిని వ్యవసాయం చేస్తే మీ పైన కేసులు పెడతామని బెదిరిస్తున్నారని అన్నారు. రెవెన్యూ భూమి పైన అటవీశాఖ అధికారులు పెత్తనం చెలాయిస్తున్నారని, ఇప్పటికే అనేకసార్లు రెవెన్యూ అధికారులకు విన్నవించుకున్న ఏమాత్రం కూడా పట్టించుకోకుండా తమకేమీ సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి రెవెన్యూ భూమి పైన పెత్తనం చెలాయిస్తున్న అటవీశాఖ అధికారుల వేధింపులను ఆపి పేదల భూములను సాగు చేసుకునే విధంగా చూడాలని, అటవీ హక్కు పత్రాలు కలిగిన భూములను ట్రాక్టర్లతో దున్ని వ్యవసాయం చేసుకోమని జిల్లా కలెక్టర్ చెప్పినప్పటికీ అటవీశాఖ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టుగా ఆదివాసులను భూమి నుండి వెల్లగొట్టడమే లక్ష్యంగా పెట్టుకుని వ్యవహరించడం ఏ మాత్రం కూడా సరికాదని అన్నారు, స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ఆదివాసీలకు కనీస అవసరాలు కల్పించలేదని అంటే ఈ ప్రభుత్వాలు ఎవరికోసం పనిచేస్తున్నాయని ప్రశ్నించారు, త్రాగడానికి గుక్కెడు నీళ్ల కోసం కిలోమీటర్ల మేర నడిచి పెద్దవాగు నుండి త్రాగునీరు తెచ్చుకొని దాహాన్ని తీర్చుకుంటున్నారు ప్రజా ప్రతినిధులకు ఆదివాసీల ఓట్లతో అవసరం ఉంది కానీ ఆదివాసులకు మాత్రం కనీస అవసరాలు తీర్చే బాధ్యత ఎందుకు లేదని ప్రశ్నించారు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఇక్కడి ఆదివాసీలకు తగు న్యాయం చేయాలని కోరారు, అనంతరం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం గ్రామ కమిటీని కొమిరెల్లి సాగర్, రెడ్డి కిరణ్ అధ్యక్ష కార్యదర్శులుగ 20 మంది తో కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొమురెల్లి చీకటి, కొమురెల్లి మొండి, కొమురెల్లి అంజి, రేగుంట కమల, రెడ్డి మదునక్క, కొమురెల్లి ఓదక్క, మంచాల గౌతమి, మానెపల్లి శంకరమ్మ, కొమురెల్లి నీలిమ, కొమురెల్లి రాజక్క, జంపం మొండి, మెస్రం సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### సభ్యత్వ నమోదు ఐడి కార్డులను పంపిణీ చేసిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి,మే 23 (ప్రభాత ఉదయం) జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర క్రియాశీలక సభ్యత్వ ఐడి కార్డులను శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గంలో నియోజకవర్గ ఇన్చార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై సభ్యులకు క్రియాశీలక సభ్యత్వ నమోదు ఐడి కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ మహేందర్ రెడ్డి సైతం పాల్గొనడంతో ఆయన శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అందించిన సందేశాన్ని పార్టీ నేతలకు కార్యకర్తలకు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాబోయే రోజుల్లో జనసేన పార్టీ జెండా ఎగరవేయడం లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యలను లేవనెత్తుతూ ప్రజల కొరకు పాటుపడాలని ప్రతి ఒక్కరికి ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల ఇన్చార్జులు, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, కోఆర్డినేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

కూకట్‌పల్లి,మే 23 (ప్రభాత ఉదయం) బాలానగర్ ఏసీపీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి.నరేష్ రెడ్డిని శుక్రవారం బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవీందర్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ బాలానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా, సీనియర్ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, పంజా రాంచందర్ ముదిరాజ్, మహమ్మద్ బాబా, ఎలిజాల యాదగిరి, సింగజోగి రామేశ్వర్, మహేందర్ రెడ్డి తదితరులు ఏసీపీ నరేష్ రెడ్డిని కలిసిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608